'ఇంటిగ్రేటెడ్' మర్మమేంటి?

- ఇప్పటికీ గురుకులాలపై స్పష్టతనివ్వని సర్కారు
- అయినా పైలట్ ప్రాజెక్టుగా 28 చోట్ల ఏర్పాటుకు కసరత్తు
- ఇప్పటికే గురుకులాల్లో ఆంగ్లమాధ్యమం.. అధునాతన కోర్సులు
- కులసంఘాలు, విద్యావేత్తల్లో అనేక అనుమానాలు
- ప్రస్తుత రెసిడెన్షియల్స్ మూసివేతకేనంటూ వాదనలు
- కార్పొరేట్ విద్యాసంస్థల కోసమేనంటున్న మేధావులు

హైదరాబాద్, అక్టోబర్10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ గురుకుల విద్య దేశానికే తలమానికంగా నిలిచింది. ఎంతో మంది నిరుపేద విద్యార్థుల భవితకు బాటలు పరిచింది. ఇందులో చదువుకున్న వేలాది మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో ప్రవేశాలు పొంది డాక్టర్లుగా, ఇంజినీర్లుగా రాణిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో 294గా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల సంఖ్యను విడతల వారీగా 1022కు విస్తరించింది. ఇప్పుడు ఆయా గురుకులాలకు శాశ్వత భవనాలను నిర్మించి, మౌలికవసతులను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, డిమాండ్ ఉన్న చోట మరిన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొత్తవాటి ఊసెత్తలేదు. ప్రస్తుతం వివిధ చోట్ల ఉన్న గురుకులాలనే 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల స్కూల్స్' పేరిట ఒకే సముదాయంలో నిర్మించేందుకు పూనుకున్నది. ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారో ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ స్కూళ్లకు సంబంధించి ఎలాంటి మార్గదర్శకాలను విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలోనే కులసంఘాలు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు, తెలంగాణ మేధావులు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల గురుకుల విద్య నిర్వీర్యమైపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ వర్గాలకు మళ్లీ ప్రాణం పోసేందుకే ఈ నిర్ణయం దోహదం చేస్తుందని నిప్పులు చెరుగుతున్నారు.

ఇంటిగ్రేటెడ్ గురుకులాల అర్థమేంటి?

'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' అంటూ సీఎంతో మొదలుకొని కాంగ్రెస్ పెద్దలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ స్కూళ్లకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి స్పష్టత లేదు. ఈ స్కూళ్లలో ఉండే వసతులు ఏమిటి? ప్రవేశాలు ఎలా కల్పిస్తారు? ఏ తరగతి నుంచి ఏ తరగతి వరకు విద్యాబోధన చేస్తారు? ఎవరి ద్వారా పాఠ్యాంశాలను బోధిస్తారు? తదితర వాటికి సంబంధించి ఇప్పటివరకు మార్గదర్శకాలను కూడా విడుదల చేయలేదు. ఇక ఇప్పటివరకు బయట వినిపిస్తున్న దాని ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇలా అన్ని గురుకులాలను ఒకే సముదాయంగా ఏర్పాటు చేస్తారట. కామన్ కాంప్లెక్స్, గ్రౌండ్, కిచెన్, డార్మెటరీ, డైనింగ్ తప్ప అకాడమిక్, అడ్మినిస్ట్రేషన్ మాత్రం ఆయా సొసైటీల వారీగానే ఉంటుందని ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. అలాయితే మరి ఒకే చోట కలిపి నిర్మించడం ఎందుకో అని విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట ఉండాలనే ఉద్దేశంతోనే ఒకే కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. కానీ వాస్తవంగా ప్రస్తుతమున్న గురుకులాల్లోనూ అన్ని వర్గాల విద్యార్థులు కలిసే చదువుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర గురుకులాల్లో 70 శాతం సీట్లు ఆయావర్గాలకు, మిగిలిన 30 శాతం సీట్లు ఇతర వర్గాలకు కేటాయిస్తున్నారు. అలాంటప్పుడు కొత్తగా ఒకే చోట అన్ని గురుకులాలను నిర్వహించడమంటే ఏదో మర్మమున్నదని విద్యావేత్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైఎస్ హయాంలో అన్ని గురుకులాలను కలిపి ఇలాగే ఇంటిగ్రేటెడ్ గురుకులాలని ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేశారని గుర్తుచేస్తున్నారు. కానీ విద్యావేత్తలు, ఉద్యోగ, ఉపాధ్యాయవర్గం నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో విరమించుకున్నారని, అ దొక విఫల ప్రయోగమని తెలుపుతున్నారు.

క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు..

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్వహణ అంతా అషామాషీ కాదని, క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు ఎదురవుతాయని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒకే సముదాయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలను నిర్వహించడమంటే కత్తిమీద సాములాంటిదని తెలుపుతున్నారు. విద్యార్థుల మధ్య వైషమ్యాలు పెచ్చరిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక గురుకులంలో 640 మంది విద్యార్థులను మేనేజ్ చేయడమే కష్టంగా మారిందని, అలాంటప్పుడు ఒకే సముదాయంలో 2400 మంది విద్యార్థులను మేనేజ్ చేయడం కత్తిమీద సాములా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు కంటే ప్రస్తుతమున్న గురుకులాలను ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకెళ్లాలని సూచిస్తున్నారు.

వ్యక్తిగత పేరు కోసమేనా..?

తెలంగాణలో గురుకులాలు రాత్రికి పుట్టి నవి కావు. పీవీ నర్సింహారావు హయాంలోనే పురుడుపోసుకున్నవి. ఇక అయితే ఉమ్మడి ఏపీ పాలనలో తెలంగాణ ప్రాంతం విద్యారంగంలోనూ తీవ్ర వివక్షకు గురైంది. ఈ నేపథ్యంలోనే స్వరాష్ట్రంలో తెలంగాణ విద్యారంగంపై నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించాలని సంకల్పించారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ దిశగా వడివడిగా బలమైన అడుగులు పడ్డాయి. స్వరాష్ట్ర ఏర్పాటు నుంచి క్రమక్రమంగా గురుకులాల సంఖ్యను పెంచారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వ్యాప్తంగా కేవలం 294 గురుకులాలు మాత్రమే ఉండగా, అందులోనూ 5-10వ తరగతి వరకు మాత్రమే విద్యనందిచేవారు. పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌ను నిర్వహించగా అవి కూడా అంతంతమాత్రమే కొనసాగేవి. అరకొర హాస్టళ్లలో చేరేందుకు విద్యార్థులు విముఖత చూపిన దుస్థితి. స్వరాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేశారు. గురుకుల విద్యను మరోమెట్టుపైకి తీసుకెళ్లారు. దేశానికే దిక్సూచీలా నిలిపారు. గురుకుల విద్య ముఖచిత్రాన్నే మార్చివేశారు. సీట్లు లేక బోసిన గురుకులాల్లో సీట్ల కోసం పోటీ పడే పరిస్థితికి తీసుకువచ్చారు. అయితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తాం అని బాహాటంగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఆచరణలో చేసి చూపుతున్నారని, గురుకులాలపై కేసీఆర్ వేసిన ముద్రను చెరిపేయాలనే కక్షతో బడుగుబలహీనవర్గాల పిల్లలను ఉన్నతవిద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపారని విద్యావేత్తలు, మేధావులు మండిపడుతున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని ప్రజా, కుల సంఘాలు మండిపడుతున్నాయి.

సముదాయం ఒకటే సరిపోదు

'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూ ల్స్' విధానం ఆచరణలో అసాధ్యం. ఒకే సముదాయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ గురుకులాలను నిర్వహించడం కాదు.. ఆయా సొసైటీల సం ఖ్యకు ఉన్న రేషియో ప్రకారం ఒకే సొసైటీ లో ఆయా వర్గాల వి ద్యార్థులకు అడ్మిషన్లను కల్పించాలి. అప్పుడు విద్యార్థుల మధ్య సఖ్య త పెరుగుతుంది. కానీ అలాకాకుండా ఒకే సముదాయంలోనే వేర్వేరుగానే నిర్వహిస్తే కులభావజాలం మరింతగా బలబడుతుంది. అంతిమంగా గురుకులవిద్యనే ప్రశ్నార్థకమవుతుంది.

- మామిడి నారాయణ
టీగారియా రాష్ట్ర అధ్యక్షుడు

కాంగ్రెస్ నియోజకవర్గాల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

నూటికి 99 శాతం అక్కడే నిర్మాణం

నేడు షాద్‌నగర్ కొండుర్గ్‌లో శంకుస్థాపన చేయనున్న సీఎం

హైదరాబాద్, అక్టోబర్10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గ కేంద్రాల్లో తొలిదశలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణాలకు నేడు (శుక్రవారం) ప్రభుత్వం శంకుస్థాపన చేయనున్నది. అయితే ఈ శంకుస్థాపనలు జరిగే వాటిల్లో ఎక్కువ నియోజకవర్గాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చెందినవే కావడం గమనార్హం. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొండుర్గ్‌లో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మధిర నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు. శంకుస్థాపన ఏర్పాట్లపై సీఎస్ శాంతికుమారి గురువారం సమీక్ష నిర్వహించారు. రోడ్లు భవనాలశాఖ ఆధ్వర్యంలో స్కూళ్ల నిర్మాణాలు జరుగుతాయని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం భూమి లభ్యత ఉన్న 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నదని చెప్పారు. తొలిదశలో కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అంధోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజకవర్గాల్లో స్కూళ్ల నిర్మాణాలను ప్రారంభించనున్నట్టు సీఎస్ వెల్లడించారు.

'రాడార్'పై నిరసనలు బేఖాతరు!

- ఆందోళనలు జరుగుతున్నా ఏర్పాటుపై ముందుకే
- దామగుండం నేవీ రాడార్ శంకుస్థాపనకు ముహూర్తం
- 15న హాజరుకావాలని సీఎం, మంత్రికి ఆహ్వానాలు
- రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరిపై ప్రజల మండిపాటు

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): దామగుండం అటవీప్రాంతంలో నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటుపై నెలల తరబడిగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడమే లేదు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని ఈ అటవీ ప్రాంతంలో కేంద్రం ఏర్పాటు శంకుస్థాపనకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఈ నెల 15న జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డికి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు గురువారం ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి ఆహ్వానాలను అందజేశారు. దీంతో పర్యావరణ వేత్తలు, ప్రజా సంఘాల నేతలు, స్థానికులు పెద్ద ఎత్తున మండిపడుతున్నారు. ఆందోళనలను పట్టించుకోకుండానే ప్రభుత్వం మొండివైఖరితో ముందుకు వెళ్తుందని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఏకపక్షంగా వ్యవహరించడంపై వికారాబాద్ జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున మండిపడుతున్నారు. నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటు చేస్తే 400 ఏండ్ల చరిత్ర గల దామగుండం రామలింగేశ్వరస్వామి ఆలయం కనుమరుగవుతుందని చెప్తున్నారు. లక్షల సంఖ్యలో విలువైన ఔషధ మొక్కలు అంతరించిపోతాయని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ ప్రాంతంలోని గిరిజన ప్రజలు నిరాశ్రయులు కావడంతోపాటు, ఇతర జంతువులకూ ముప్పు వాటిల్లుతుందని భయపడుతున్నారు. భావితరాలకూ అన్యాయం జరుగుతుందని, రాడార్ రేడియేషన్‌తో శారీరక, మానసిక రుగ్మతలతో తీవ్ర అనారోగ్యాల పాలవుతారని పర్యావరణవేత్తలు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. 2027 నాటికి ఈ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నెల 15న ఎలాంటి వ్యతిరేకత వస్తుందనే ఆందోళన పోలీసు, అటవీశాఖ అధికారుల్లో నెలకొన్నది.

గురుకులాల్లో మార్పులెందుకు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన ఆర్ కృష్ణయ్య

అభివాదం చేస్తున్న ఆర్. కృష్ణయ్య, విజయ్ ఆర్యన్, సైదులు తదితరులు

హైదరాబాద్ (ఖైరతాబాద్), అక్టోబర్ 10: విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాలంటే ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ మాదిరిగా ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ ప్రారంభించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం జరిగింది. దీనికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 640 మంది పిల్లలకు ఏడు నుంచి పది ఎకరాల భూమి కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం 2560 మంది విద్యార్థులకు కేవలం 25 ఎకరాలు మాత్రమే కేటాయిస్తుందని, అది దేనికి సరిపోతుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వి జయ్ ఆర్యన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన ఇంటిగ్రేటెడ్ గురుకులాలతో విద్యార్థులకు ఒరిగేదేమీ లేదన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, లెక్చరర్స్ జేఏసీ అధ్యక్షుడు మధుసూదన్, నిరుద్యోగుల జేఏసీ అధ్యక్షుడు నీల వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు సైదులు, అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంశీకృష్ణ, అంజి, రాఘవేందర్, నందగోపాల్ పాల్గొన్నారు.

పోలీసు స్థలాలపై సర్కారు కన్ను

మొదటిపేజీ తరువాయి...

స్థలాలను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు భారీ స్కెచ్ వేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి.

అల్లర్లు జరిగితే వేగంగా స్పందించేలా..

నగరంలో శాంతి భద్రతల సమస్యలు, ఇతరత్రా అల్లర్లు జరిగినప్పుడు నిమిషాల వ్యవధిలో రిజర్వు ఫోర్స్ దిగేలా గతంలోని ప్రభుత్వాలు నగరం నడిబొడ్డున ఆర్మ్డ్ రిజర్వు ఫోర్స్ హెడ్ క్వార్టర్స్ ఏర్పాటు చేశాయి. అంబర్‌పేటలోని సీపీఎల్ గ్రౌండ్‌లో పోలీస్ ట్రైనింగ్ కాలేజీ, స్పెషల్ ఆర్మ్డ్ రిజర్వు ఫోర్స్, స్పెషల్ సివిల్ పోలీస్, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన ఆర్మ్డ్ రిజర్వు ఫోర్స్, జిల్లా పోలీసు దవాఖాన, ఈస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయం ఇలా పలు విభాగాలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడున్న పోలీస్ ట్రైనింగ్ కాలేజీని మేడ్చల్‌కు పూర్తిస్థాయిలో తరలించి, దానికున్న 20 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమైనట్టు సమాచారం. ఇటు సిటీ ఆర్మ్డ్ ఫోర్స్, అటు రాచకొండ ఆర్మ్డ్ ఫోర్స్, స్పెషల్ ఫోర్స్ ఇక్కడ ఉంటాయి. 1991కి ముందు నగరంలో మతకలహాలు భారీగా జరిగాయి. ఈ సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసే లా అండ్ ఆర్డర్ పోలీసులకు తోడుగా ఆర్మ్డ్ రిజర్వు ఫోర్స్ క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటూ గొడవలను ఎప్పటికప్పుడు అదుపు చేసేవి. పేట్లబురుజు హెడ్ క్వార్టర్స్ ఓల్డ్‌సిటీలో ఉండడంతో పరిసర ప్రాంతాల్లో జరిగే గొడవలను అదుపు చేయడానికి అక్కడి నుంచి ఆర్మ్డ్ రిజర్వు ఫోర్స్ వచ్చేది. 2003లో రంగారెడ్డి జిల్లాలో నుంచి శివారు ప్రాంతాలను కలుపుతూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు, ఆ సమయంలో సైబరాబాద్ ఆర్మ్డ్ రిజర్వు ఫోర్స్‌కు అంబర్‌పేటలోని సీపీఎల్ గ్రౌండ్‌లో కొంత స్థలాన్ని కేటాయించారు. అంబర్‌పేట నుంచి అప్పుడు సైబరాబాద్ కమిషనరేట్‌లో ఏవైనా గొడవలు జరిగితే క్షణాల్లో ఇక్కడి నుంచి ఫోర్స్‌ను దింపేందుకు ఈజీగా ఉండేది. 2016లో సైబరాబాద్‌ను సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లుగా విభజించారు. అంబర్‌పేటలోని 'కార్' హెడ్ క్వార్టర్స్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ కిందకు వచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం శాంతిభద్రతలను పటిష్ఠంగా నిర్వహించడంతో ఉమ్మడి కమిషనరేట్ల పరిధిలో ఎలాంటి మత కలహాలకు తావులేకుండా పోయింది.

రేస్‌క్లబ్ మార్చేందుకూ కసరత్తు

మలక్‌పేట్‌లో ఉన్న హైదరాబాద్ రేస్‌క్లబ్‌ను కూడా ఫోర్త్‌సిటీ, శంషాబాద్ ప్రాంతానికి తరలించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. అయితే ఇందుకు రేస్‌క్లబ్ యాజమాన్యం అంగీకరించాల్సి ఉంటుంది. 1961లో హైదరాబాద్ రేస్‌క్లబ్ మలక్‌పేట్‌లో సుమారు 130 ఎకరాల వరకు భూమిని కొనుగోలు చేసింది. ఇక్కడ గుర్రపు పందేలు నిర్వహించడంతో పాటు శిక్షణ కూడా ఇస్తుంటారు. సిబ్బందికి క్వార్టర్స్ కూడా ఏర్పాటు చేసింది. క్రమంగా నగరం అభివృద్ధి చెందడంతో ఇప్పుడు నగరం నడిబొడ్డులోకి రేస్ కోర్సు వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఈ స్థలాన్ని ప్రభుత్వం తీసుకొని దీనికి బదులుగా మరో ప్రాంతంలో రేస్‌కోర్సుకు స్థలాన్ని కేటాయించాలని భావిస్తున్నది. ఈ స్థలం అభివృద్ధిని కూడా ప్రైవేటు సంస్థలకు ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది. ప్రభుత్వం మాత్రం ఇక్కడ పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్తున్నప్పటికీ అసలు విషయం అది కాదని సమాచారం.

జూబ్లీహిల్స్ రోడ్ నెం 36లో ఏర్పాటు చేసిన వారాహి సిల్క్స్ షోరూంలో సినీ హీరో నందమూరి బాలకృష్ణ. హీరోయిన్ మీనాక్షి చౌదరి తదితరులు

వారాహి సిల్క్స్ ప్రత్యేక ఆఫర్లు

బంజారాహిల్స్, అక్టోబర్ 10: వారాహి సిల్క్స్ హైదరాబాద్‌లో షోరూంను ప్రారంభించింది. జూబ్లీహిల్స్ రోడ్ నెం 36లో నూతనంగా ఏర్పాటు చేసిన షోరూంను టాలీవుడ్ హీరో నందమూరి బాలకృష్ణ, కంపెనీ బ్రాండ్ అంబాసిడర్ హీరోయిన్ మీనాక్షి చౌదరి చేతులమీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. వారాహి సిల్క్స్ అటు సాంప్రదాయ వస్త్రాలకు, ఇటు ఫ్యాషన్ వస్త్రాలకు వారధిగా నిలుస్తున్నదన్నారు. గుంటూరులో 1969 నుంచి సేవలు అందిస్తున్న కన్యకాపరమేశ్వరి సిల్క్ స్టోర్ 55 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు సరికొత్త పట్టు వస్త్రాలను అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లో సరికొత్త సిల్క్స్ షోరూంను ఏర్పాటు చేశామని సంస్థ నిర్వాహకులు యేచూరి మణిదీప్, డా. స్పందన తెలిపారు. షోరూం ప్రారంభం సందర్భంగా కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. రూ.25 వేల కొనుగోలుపై అరగ్రాము గోల్డ్ కాయిన్, రూ. 50 వేల కొనుగోలు మీద ఒక గ్రాము బంగారం, రూ. 1 లక్ష కొనుగోలు మీద 2గ్రాముల బంగారు కాయిన్ అందిస్తామని వివరించారు. దీంతోపాటు రూ.50 వేలకు పైబడి కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరు లక్కీ డ్రాలో పాల్గొనే అవకాశం కల్పించింది. లక్కీ డ్రాలో ముగ్గురు విజేతలను ఎంపిక చేసి వారికి రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షల విలువైన అన్‌కట్ డైమండ్ నెక్లెస్‌ను గెలుచుకునే అవకాశం కల్పించింది. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈ నెల 30 వరకు మాత్రమే అమలులో ఉంటాయని వెల్లడించింది.

అదానీని దాటేసిన ముకేశ్ అంబానీ

- 108 బిలియన్ డాలర్లతో దేశీయ శ్రీమంతుడు
- ఫోర్బ్స్ సంపన్నుల జాబితా విడుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మళ్లీ దేశీయ శ్రీమంతుడిగా అవతరించారు. 119.5 బిలియన్ డాలర్ల సంపదతో దేశీయ కుబేరుల జాబితాలో తొలి స్థానం దక్కించుకున్నారని ప్రస్తుత సంవత్సరానికిగాను ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గతేడాదికాలంలో ముకేశ్ సంపాదన 27.5 బిలియన్ డాలర్లు పెరిగి 119.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు తెలిపింది. ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన 13వ స్థానంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో గౌతమ్ అదానీ నిలిచారు. గడిచిన ఏడాదికాలంలో గౌతమ్ అదానీ సంపద 48 బిలియన్ డాలర్లు పెరిగి 116 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. దేశీయ 100 మంది శ్రీమంతులు సంపద విలువ 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2023లో 799 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద 40 శాతం అధికమై ట్రిలియన్ డాలర్లు అధిగమించింది. స్టాక్ మార్కెట్లు పుంజుకోవడం ఇందుకు కారణమని పేర్కొంది.

టాప్-10 దేశీయ శ్రీమంతులు వీరే..

పేరు	సంపద (బిలియన్ డాలర్లలో)
ముకేశ్ అంబానీ	119.5
గౌతమ్ అదానీ	116
సావిత్రి జిందాల్	43.7
శివ్ నాడర్	40.2
దిలీప్ సంఘ్వీ	32.4
రాధాకిషన్ దమానీ	31.5
సునీల్ మిట్టల్	30.7
కుమార మంగళం బిర్లా	24.8
సైరస్ పూనావాలా	24.5
బజాజ్ కుటుంబం	23.4

జాబితాలోకి పార్థసారథి రెడ్డి

ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన జాబితాలోకి కొత్తగా ఇద్దరు తెలుగువాళ్లు ప్రవేశించారు. వీరిలో హెటిరో గ్రూపు ఫౌండర్ బీ పార్థ సారథి రెడ్డి ఉన్నారు. 3.85 బిలియన్ డాలర్ల సంపదతో 81వ స్థానంలో ఉన్నారు. అలాగే బయోలాజిక్ ఈ అధినేత మహిమా దాట్లా 3.3 బిలియన్ డాలర్లతో 100వ స్థానంలో నిలిచారు.

ఫోర్డ్‌ను నిలబెట్టింది టాటానే

అవమానించినవాళ్లే అభినందించారు..

ముంబై, అక్టోబర్ 10: ఏమీ తెలియకుండా ఎందుకొచ్చారన్నారు.. ఎగతాళి చేసి, అవమానించి పొమ్మన్నారు.. చివరకు అదే వ్యక్తి చేయూతతో పరువు కాపాడుకున్నారు. టాటా మోటర్స్, ఫోర్డ్ మోటర్స్ మధ్య జరిగిన ఘటనలు.. రతన్ టాటా పట్టుదల, మంచితనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ఇదీ సంగతి..

1998లో తన కలల ప్రాజెక్ట్ 'టాటా ఇండికా' కారును టాటా మోటర్స్ ద్వారా రతన్ టాటా దేశీయ ఆటో మార్కెట్‌కు పరిచయం చేశారు. భారత్‌లోనే ఇది డీజిల్ ఇంజిన్ కలిగిన తొలి హచ్‌బ్యాక్ మాడల్ కావడం విశేషం. కానీ అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో ఏడాదిలోపే టాటా మోటర్స్ తమ కార్ల వ్యాపారాన్ని అమ్మేయాలని నిర్ణయించుకున్నది. ఇందుకు అమెరికా ఆటో దిగ్గజం ఫోర్డ్ కంపెనీయే సరైనదని భావించింది. ఫోర్డ్ మోటర్స్ నుంచీ అందుకు తగ్గట్టుగానే సంకేతాలొచ్చాయి. ఈ క్రమంలోనే బాంబే హౌజ్‌కు ఫోర్డ్ అధికారులు వచ్చి టాటాతో సమావేశమయ్యారు. ఆ తర్వాత డీల్ కుదుర్చుకొనేందుకు రతన్ టాటా తన బృందంతో అమెరికాలోని డెట్రాయిట్‌కు బయలుదేరారు. అక్కడ ఫోర్డ్ చైర్మన్ బిల్ ఫోర్డ్‌ను కలుసుకొని మాట్లాడారు. కానీ దాదాపు 3 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో ఊహించని రీతిలో టాటా టీమ్‌కు అవమానం ఎదురైంది. 'మీకేమీ తెలియదు. మరెందుకు ప్యాసింజర్ కార్ల తయారీకి దిగారు' అని ఫోర్డ్ అధికారులు అవమానకరంగా మాట్లాడినట్టు అప్పటి టాటా బృందంలో ఉన్న ఒకరు ఇప్పుడు గుర్తుచేసుకున్నారు. దీంతో ఆ డీల్ విఫలమైంది. వెంటనే భారత్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఇలా న్యూయార్క్‌కు విమానంలో వెళ్తున్నప్పుడు రతన్ టాటా అన్ని కొన్ని మాటల్ని ఇప్పటికీ తాను మర్చిపోలేదని చెప్పుకొచ్చారాయన. అప్పుడే రతన్ టాటా.. తమ యూనిట్‌ను అమ్మేది లేదని నిర్ణయించుకున్నారని, దీని అభివృద్ధికి మరింత దృష్టి పెట్టాలని కూడా నిశ్చయించుకున్నారని నాటి బృందంలో ఒకరిగా ఉన్న ప్రవీణ్ కాడ్లే తెలిపారు. ఆ తర్వాత టాటా మోటర్స్ ప్యాసింజర్ కార్ల విభాగం ఎంతటి విజయాల్ని సాధించిందో తెలిసిందే.

9 ఏండ్ల తర్వాత..

2008లో అమెరికాలో చోటుచేసుకున్న భీకర మాంద్యం.. ఫోర్డ్‌ను గట్టి దెబ్బే తీసింది. దీంతో దివాలా అంచున నిలబడింది. అయితే అప్పుడే ఫోర్డ్‌కు టాటా నుంచి ఓ గొప్ప ఆఫర్ వచ్చింది. ఫోర్డ్‌కు చెందిన ప్రఖ్యాత బ్రాండ్లు జాగ్వర్, లాండ్ రోవర్ (జేఎల్ఆర్)లను కొంటామని టాటా మో